# తెలుగుజాతి నుంచి మద్దతు మాకు ఊరటనిచ్చింది

## సత్యం.. తన బలం ఎంతో చూపించింది: భువనేశ్వరి



**అమరావతి, అక్టోబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి:** తన భర్త చంద్రబాబు అరెస్టుతో ఈ 53 రోజుల కాలం ఎంతో వేదన, తట్టుకోలేనంత బాధతో క్షణం ఒక యుగంలా గడిచిందని తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు.. ఈ కష్టసమయంలో తెలుగు జాతి నుంచి వచ్చిన మద్దతు మాకు ఎంతోఊరట నిచ్చిందని పేర్కొన్నారు. సత్యం యొక్క బలం ఎంతో చూపించిందని, ఎపుడూ బయటకు రాని మహిళలు సైతం, కక్ష సాధింపు రాజకీయాలపై పోరాటంలో రోడ్డెక్కి.. చేసిన నిరసనలు , ,వారు చూపిన తెగువ, మాకు మరింత స్ఫూరినత నిచ్చాయని పేర్కొన్నారు. 'నిజం గెలవాలి' అనే పోరాటంలో మద్దతుగా నిలిచిన ప్రతి పౌరుడికి, ప్రతి మహిళకు శిరస్సు వచ్చి కృతజ్ఞతలు చెబుతున్నారని తెలిపారు.. నా భ ర్త అరెసు తో 53 రోజులుగా ఇక్కడే బసచేసిన నన్ను మీ ఇంటి బిడ్డలా చూసుకున్న రాజమహేంద్రవరం ప్రజల ఆదరణ, ప్రేమ ఎప్పటికీ మర్చిపోలేనని, ఆ ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరగాలి అని కోరుకుంటున్నానని భువనేశ్వరి ట్వీట్ చేశారు



## సూర్యచంద్ర ఆమరణదీక్ష భగ్నం చేసిన పోలీసులు

### - రైతులకు నష్టపరిహారం ఇచ్చే వరకూ దీక్ష కొనసాగిస్తా
### - జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర
### - 2వ రోజు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమరణ దీక్ష

**గండేపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లాలోని మెట్ట ప్రాంతమైన జగ్గంపేట, గండేపల్లి మండలాలో ని తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లోనూ తాళ్లూరు లిఫ్ట్ ఆయకట్టు కింద ఉన్న రైతులు పండించిన పంటలు ఎండిపోయి నష్టపోవడంతో వారికి తగిన నష్ట పరిహారం చెల్లించాలంటూ జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర సోమవారం సాయంత్రం తాళ్లూరు లిప్టు వద్ద తలపెట్టిన ఆమరణ దీక్షను మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో పోలీసులు భగ్నం చేసి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సకు సహకరించకుండా సూర్యచంద్ర రైతులకు న్యాయం చేసి తగిన నష్టపరిహారం చెల్లించేంత వరకూ ఆమరణ దీక్ష విరమించేది లేదంటూ దీక్ష కొనసాగిస్తున్నారు.

## వెనుకబడిన ప్రాంతాలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

### - ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి
### - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర నేతలు డిమాండ్

**అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలపై ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, సాగు తాగునీటి విషయంలోనూ, పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తూ, కంటి తుడుపు చర్యలతో సరిపెడుతున్నాయని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర నాయకులు విమర్శించారు. ముఖ్యంగా అత్యంత వెనుకబడిన దేశంలోనే రెండో అతి పెద్ద కరువు ప్రాతంగా ఉన్న అనంతపురంజిల్లాతోపాటు రాయలసీమలో ప్రజలు, రైతన్నలను ఆదుకోవడంలో తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నాయని, పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలు చూస్తున్నాయి తప్పా.. దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే కార్యచరణచేయడం లేదని ధ్వజమెత్తారు. మంగళవారం అనంతపురంలోని ఎస్కేయూనివర్సిటీ వద్దనున్న ఆకుతోటపల్లిలో గంటల నారాయణరెడ్డి ఫాంహౌస్‌లో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కెవి.రమణ అధ్యక్షోపన్యాయం చేస్తూ, రాజకీయ పార్టీలు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి ఆ దిశగా ఉద్యమాలు నిర్వహించేందుకు సమగ్ర కార్యచరణతో ముందుకు వెళ్తోందన్నారు. సాగునీటి జలాలను కేటాయింపులకు అనుగుణంగా సాధించాల్సిన అవసరం ఉందని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు నీటిని నిలువ ఉంచుకోవడానికి అవసరమైన స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటుచేయాల్సి ఉందని, కృష్ణా, తుంగభద్ర జలాలు రాయలసీమకు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపిఎస్ఎస్ గౌరవాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ఆలూరు రామిరెడ్డి మాట్లాడుతూ.. తరతరాలుగా వెనుకబడిన రాయలసీమ, అనంతపురం జిల్లాను ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక, ప్రత్యేక రాష్ట్ర విభజనచట్టంలోని అంశాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు. ఆకుతోటపల్లి గంటల నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓట్ల కోసం రాజకీయ నిర్ణయాలు చేస్తందని విమర్శించారు. ఉపాధ్యక్షులు గాజుల వెకటసుబ్బయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, రాయలసీమ ఉత్తరాంధ్ర వటి కరువు ప్రాంతాలను కాపాడుకోవడానికి ఐక్య కార్యచరణతో ఉద్యమాలు చేయక తప్పదన్నారు. ఈ సమావేశంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా హొన్నూర్, నాయుడు, పెద్దిరెడ్డి, సహాయ కార్యదర్శిలు రాజేశ్వరి, కృష్ణవేణి, సభ్యులు బెస్త శ్రీనివాసులు, కుళ్లాయప్ప, శ్రీనివాసులురెడ్డి, గంజి మురళీ, కోదండరాం, లక్ష్మినారాయణరెడ్డి, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాబుకు బెయిల్ రావడాన్ని స్వాగతిస్తున్నాం

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి
### - టిడిపితో పొత్తు కేంద్ర నాయకత్వం నిర్ణయిస్తుంది



**రేణిగుంట, అక్టోబరు 31 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నది కేంద్ర ప్రభుత్వమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం పురంధేశ్వరి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆమెకు ఘన స్వాగతం లభించింది. ఆమెకు స్వాగతం పలికిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనందకుమార్, బీజేపీ రాష్ట్ర నేత సామంచి శ్రీనివాసులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు చంద్రప్ప, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, కో-కన్వీనర్ మేళం సుబ్రహ్మణ్యం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. అనంతరం పురంధేశ్వరి విమానాశ్రయ పోర్టు కోలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుకు బెయిల్ రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యంగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నది బీజేపీ ప్రభుత్వమన్నారు. రాష్ట్ర జిల్లాల పర్యటనను శ్రీవారి పాదాల చెంత నుంచి ప్రారంభించడం అదృష్టమన్నారు. స్వామివారి చల్లని చూపు పార్టీ, పార్టీ కార్యకర్తలపై ఉంటుందని భావిస్తున్నానన్నారు. తిరుపతి జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహకారం అందిస్తుందన్నారు. రేణిగుంట నుంచి పొయ్య మీదుగా నాయుడుపేట వరకు 1860 కోట్ల రూపాయలతో నేషనల్ హైవే 71 ఆరులైన్లనిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందిస్తున్నదన్నారు. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నదన్నారు. వీటికి కావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్నదన్నారు. తిరుపతిని స్మార్ట్ సిటీగా గుర్తించి 87 ప్రాజెక్టులకు గాను కేంద్ర ప్రభుత్వం 1650కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. పేదవాడి సొంతింటి కల సహకారం చేయడానికి దాదాపు రాష్ట్రానికి 25 లక్షల ఇళ్ళను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కిందకేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన టిట్కో ఇళ్ళను పేదవానికి ఇచ్చిన దాఖలా లేవన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధి ద్వారా సంవత్సరానికి 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. జల్ మిషన్ కింద పేదవారికి కొళాయి కనెక్షన్ ఇస్తున్నామన్నారు. శ్రీకాళహస్తితో 450 కొళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు.
పార్కుల అభివృద్ధి కోసం కోటి 70 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఉన్న అపోహను తొలగించడానికి ఇలా చెప్పాల్సి వచ్చిందన్నారు. నాణ్యత లేని మద్యాన్ని పేదలకు అందించి వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. ఇసుక మాఫియా ఇసుకతో పాటు ప్రకృతిని కబళి చేస్తున్నారన్నారు. టీడీపీతో పొత్తు విషయం కేంద్ర అధి నాయకత్వం చూసుకుంటుందని తెలిపారు. తరువాత ఆమె తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

# ప్రభుత్వానికి అపఖ్యాతి తెస్తున్న మున్సిపల్ సిబ్బంది

### కౌన్సిల్ సమావేశంలో ఆగ్రహం వ్యక్తంచేసిన చైర్మన్ రాఘవేంద్ర
### ఇంజనీరింగ్ డిఇ, ఏఇలను సరండర్ చేయాలని కమిషనర్‌కు సూచించిన చైర్మన్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** పురపాలక సంఘంలోని ఇంజనీరింగ్‌శాఖ అధికారుల తప్పిదాల వలన ప్రభుత్వానికి, ఎంఎల్ఏకి, మున్సిపల్ కౌన్సిల్‌కు చెడ్డపేరు వస్తోందని, బాధ్యతా రాహిత్యంగా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న డిఇఇ, ఏఇలను ఇంజనీర్ ఇన్‌చీఫ్‌కు సరెండర్ చెయ్యాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మండపడ్డారు. పాలకవర్గానికి మచ్చ వస్తుందని, అవినీతి, అవకతవకలతోపాటు బాధ్యతారాహిత్యం పెరిగిపోయిందని, ఎన్నిసార్లు కౌన్సిల్ సమావేశంలో హెచ్చరించిన వారిలో మార్పు రావటం లేదంటూ చైర్మన్‌తోపాటు వైస్‌చైర్మన్, అధికారపక్షం, ప్రతిపక్ష సభ్యులు కూడా సిబ్బందిపై ధ్వజమెత్తారు. మంగళవారం జరిగిన మున్సిపల్ ప్రత్యేక సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. సభలో ప్రధానంగా ఇంజనీరింగ్, శానిటేషన్, రెవిన్యూ శాఖల సిబ్బంది పనితీరులపై పాలకపక్షం, ప్రతిపక్షం సభ్యులతోపాటు చైర్మన్ కూడా తమ తీవ్ర అభ్యంతరం వ్యక్తపర్చారు. చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ కనీసం కౌన్సిల్ సమావేశాలకు కూడా ఆలస్యంగా వస్తున్నారని, ఈసారి నుండి ఆలస్యంగా వచ్చే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, అధికారపక్ష కౌన్సిలర్లు సామినేని వెంకటకృష్ణప్రసాదు, వట్టెం మనోహర్, పందుల రోశయ్య, కొలగాని రాము, గింజుపల్లి వెంకట్రామయ్య, ప్రతిపక్ష కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, వేదులాపురి అలేఖ్య, సూర్యదేవర ఉషారాణి, నకిరికంటి వెంకట్, కర్ల శాంతకుమారి తమ వార్డు సమస్యలు ప్రస్తావిస్తూ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా సమస్యల పరిష్కారంపట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కాగా రాంకో సిమెంట్స్ ఫ్యాక్టరీకి 11.32 ఎకరాల జెడ్‌పి భూములను కేటాయించటంలో పలు అభ్యంతరాలను కౌన్సిలర్లు వ్యక్తంచేశారు. దీంతో ఈఅంశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ రాఘవేంద్ర ప్రకటించారు. ఈభూములను మున్సిపల్ డంపింగ్ యార్డుకు కేటాయించాలని కౌన్సిలర్ వెంకట్ కోరటంతో చైర్మన్ తహసీల్దార్‌కు ఈమేరకు పాజిబుల్టీస్ గురించి పరిశీలన చేయాలని సూచించారు. రాంకో సిమెంట్స్ ఇప్పటికే కాలుష్యాన్ని వెదజల్లుతుండగా రెసిడెన్షియల్ జోన్‌లోవున్న ఈభూములను రాంకో వారికి ధారాదత్తంచేసే ప్రక్రియలను విడనాడి డంపింగ్ యార్డుకు కేటాయించటం సముచితమని పలువురు కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కార్యాలయ ప్రహరీగోడ పగులగొట్టి బడ్డీకొట్టు ఏర్పాటుచేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదని మరికొందరు ఇలాగే గాలి మిషన్ సెంటర్ కూడా పెట్టాలని ప్రయత్నిస్తున్నారని టిడిపి కౌన్సిలర్ సూర్యదేవర ఉషారాణి విచారం వ్యక్తంచేశారు. రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ కావటం లేదని, డబ్బులు కావాలా బియ్యం కావాలా అంటూ పంపిణీ దారులు లబ్ధిదారులను అడుగుతున్నారని కౌన్సిలర్ వెంకట్ సభలోని తహసీల్దార్‌కు ఫిర్యాదుచేశారు.



మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర అధ్యక్షతన వాడిగా వేడిగా ప్రతిపక్ష, పాలకపక్ష సభ్యుల వాగ్వాదంతో జరుగుతున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

# అన్నదాతలను అవహేళన చేసిన వారా మమ్మల్ని విమర్శించేది!

## సాగునీటి విషయంలో మా తర్వాతే ఎవరైనా!

### జెసి సోదరుల తీరుపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి విమర్శలు



కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**తాడిపత్రి,అక్టోబరు31, ప్రభాతవార్త:** సాగునీరడిగేందుకు వెళ్లిన పెద్దవడుగూరు రైతులను అవహేళన చేసిన జేసీ సోదరులా మా ప్రభుత్వ తీరును విమర్శించేది అంటూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం విమర్శించారు. ఇటీవల జేసీ సోదరులు పెద్దవడుగూరు తెదేపా నాయకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆ మండల రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని, తన సోదరుడు జేసీ దివాకర్‌రెడ్డిని పెద్దవడుగూరు మండలానికి ఇన్‌ఛార్జిగా నియమిస్తామని జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రకటించాడంటే అతని కపట ప్రేమను ఇట్టే గ్రహించవచ్చని ఎమ్మెల్యే అన్నారు. ఏ మండలం మీద కూడా అభిమానం చూపని జేసీ ప్రభాకర్‌రెడ్డి తాను కాని, తన సోదరుడు కాని ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సాగునీరు ఎలా వదిలేవాళ్లమని పేర్కొనడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. గత 35 ఏళ్లలో పెద్దవడుగూరు మండల రైతులు జేసీ సోదరుల వద్దకు నీటి కోసం వెళితే ఏ రోజైనా నీరు వదులుతామని చెప్పిన సందర్భాలున్నాయా అంటూ స్థానికులను ఆయన ప్రశ్నించారు. సొంత నిధులు కూడా వెచ్చించి గుత్తి, పెద్దవడుగూరు, యాడికి పరిధిలోని కాలువ అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత, నాలుగేళ్ల పాటు రెండు పంటలకు సాగునీరు అందించిన ఖ్యాతి నాది, మా ప్రభుత్వానిదని పెద్దారెడ్డి పేర్కొన్నారు. రైతులంటే చిన్నచూపు, హేళన భావమున్న వారు ఎమ్మెల్యేగా, ఎంపీగా పదవి పొందినప్పటికి ఇక్కడి నుంచి ఛాగల్లుకు వారి స్వార్థం కోసం ప్రత్యేక కాలువ తవ్వుకున్నారని, అందులో భాగంగా భూమిని సేకరించిన రైతులకు పరిహారం అందించడంలో తీరని అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. తుంగభద్ర, మిడ్ పెన్నార్ జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుముఖం పట్టిన దృష్ట్యా సరిపడా నీళ్లు వదలడం సాధ్యం కాలేదని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించి ఎన్నో కుటుంబాలను నాశనం చేసిన జేసీ సోదరులకు పెద్దవడుగూరు మీద ప్రేమ ఉందంటే ఎలా నమ్ముతారని ఆయన అన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి తన అవసరాలకు కుటుంబ సభ్యులను కూడా బలితీసుకోవడానికి వెనుకాడడని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రస్థాయిలో పేరున్న జేసీ దివాకర్‌రెడ్డిని ఒక మండలానికి ఇన్‌ఛార్జిని చేస్తానని ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నాడంటే తన అన్నను ఏ స్థాయికి దిగజార్చాడో మీరే అర్థం చేసుకోండని ఆయన అన్నారు. నేను రైతు బిడ్డను కావడంతో రైతుల కష్టాలు నాకు తెలుసని, అందుకే అవకాశమున్నప్పుడల్లా సాగునీరు అందిస్తున్నానని ఆయన తెలిపారు. తమ ఉనికిని కాపాడుకోవడానికి జేసీ సోదరులు ఆపసోపాలు పడుతున్నారని, తన స్థాయి ఎక్కడి నుంచి ఎక్కడికి పడిపోయిందనే విషయాన్ని జేసీ దివాకర్‌రెడ్డి కూడా గ్రహించాలని, ఎన్నికలు సమీపుస్తున్న వేళ జేసీ సోదరులు పల్లెల్లో కక్షలు రేకెత్తిస్తారని నేను సంయమనం పాటిస్తున్నానని ఆయన అన్నారు.

# దేశంలో సామాజిక న్యాయం అమలుచేస్తున్న ఏకైక సిఎం జగన్మోహనరెడ్డి

### - ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదులు, డైనింగ్ హాలు ప్రారంభించి శిలా ఫలకం ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** భారతదేశంలో సామాజిక న్యాయం అమలుచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర, ప్రభుత్వవిప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం రాత్రి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని సత్యనారాయణపురంలో రూ.2.32 కోట్లతో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులు, డైనింగ్ హాలును మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానాన్ని కల్పించిన సిఎం ఐదు కోట్ల మందికి పలు విధాలుగా లబ్ధిచేకూర్చారన్నారు. అభివృద్ధి చేసే వారికే ప్రజలు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఏనాడు జరుగనన్ని అభివృద్ధి పనులు తమ హయాంలో జరిగాయన్నారు. నాడు డాక్టర్ వైఎస్ఆర్, నేడు జగనన్న ప్రభుత్వాలలో తాను ఎంఎల్ఏగా అన్నిరంగాలను అభివృద్ధిపర్చినట్లు చెప్పారు. కాగా నియోజకవర్గంలో ఎస్‌టి జనాభా ఎక్కువగా ఉన్న బూదవాడ, ధర్మవరప్పాడుతండ, మాచినేనిపాలెం, కన్నెవీడు, గోపినేనిపాలెం, శివాపురం గ్రామాల్లో ఎస్‌టి కమ్యూనిటి భవనాల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరుచెయ్యాలని విప్ ఉదయభాను మంత్రిని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమాల్లో యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, యార్డు చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, నాయకులు తుమ్మేపల్లి నరేంద్రరావు, బాజి, వేల్పుల రవికుమార్, బత్తుల రామారావు, వట్టెం మనోహర్, ప్రిన్సిపాల్ ఉమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


# అక్రమంగా నాటుతుపాకులు ఉంటే చర్యలు తప్పవు

### -18 మంది నిందితులు అరెస్టు - 16 నాటుతుపాకులు స్వాధీనం :జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, అక్టోబరు 31,** ప్రభాతవార్త: అక్రమంగా నాటుతుపాకులు కలిగివుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. వన్యప్రాణాలను నిస్కారణంగా చంపే నాటుతుపాకీ నిందితులు 18 మంది టెక్కిలి అంజనేయులు, నరసింహా, గుజ్జారి శేఖర్,ఉదయగిరి నారాయణ,ఎం శివ, పులి పాములేటి, కంభంపాటి నాగరాజు, మేకల రామాంజనేయులు,కాకీ హరి,కాకీ రామాంజనేయులు, కొమ్మి అంకన్న,రాగి పాములేటి, వరికుంట్ల నారాయణ, సారం వీరయ్య, కొమ్మి ప్రభాకర్, సారం అంజనేయులు, కొమ్మి రామకృష్ణ, ఇళ్ళ తిరుపతిలను అరెస్టుచేసి వారి నుండి 16 నాటుతుపాకులను, తుపాకులకు ఉపయోగించే బ్యారల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకటరామయ్య, రూరల్ సిఐ నరసింహులు సిబ్బందితో కలిసి విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కార్డన్ సర్చ్ అపరేషన్ నిర్వహించాం ఐదు పార్టీలుగా విడిపోయి అహోబిలం గ్రామాన్ని చుట్టుముట్టి తనిఖీ సోదాలు చేశామన్నారు. ఇందులో ఒకరు పారిపోయారని తెలిపారు. తెలంగాణ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన ఆత్మకూరు, శ్రీశైలం, నందికోట్కూరు తదితర ప్రాంతాల్లో గట్టి నిఘాతో సోదాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. హత్యలకు, వన్య పాణాలకు హాని కలిగించే నాటు తుపాకులు కలిగిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. డిజిపి కెవి రాజేంద్రనాద్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు డిఐజి సెంథిల్‌కుమార్, అడిషనల్ జి వెంకటరాముడు పర్యవేక్షణలో సిఐలు, ఎస్ఐలు అన్ని ప్రాంతాలను ముమ్మరంగా కాటన్‌సర్చ్ అపరేషన్ నిర్వహించారు.

## పోలీసులు ఉద్యోగులకు విశ్రాంతి ఉండదు, వారి ఆలోచనలు నిరంతరం బాధ్యతాయుతం

### - ఎపి డిజిపి కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి



**విజయవాడ,అక్టోబరు31, ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తి బాధ్యతను పోలీసు ఉద్యోగులు అత్యంత శ్రద్ధతో చేపడతారని, ఎంత వత్తిడి వున్న నేరశోదనలో మంచి ఫలితాలు సాధిస్తారని ఏపీ డీజీపీ కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.ఏ పోలీసు పదవి విరమణతో సామాజిక బాధ్యతను విస్మరించరన్నారు.ఎప్పుడు ఏలా సమాజానికి ఉపయోగపడాలని భావిస్తారన్నారు.శనివారం కాలం ఏపీ పోలీసు శాఖలో పనిచేసి,అనేక రివార్డులు.,అవార్డులు, ప్రజా ప్రశంసలు పొందిన సీనియర్ పోలీసు అధికారిణి ఏఆర్ అనురాధ డీజీ హోదాలో పదవి విరమణ చేసారు.పోలీసు శాఖలో పలు విభాగాల్లో పనిచేసి గుర్తింపు పొందారు.ఏఆర్ అనురాధ అంటే ఒక బ్రాండ్‌గా నిలిచారు.పోలీసు శాఖలో వివిధ హోదా పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందిన సురేంద్రబాబు ఆయా శాఖలో గుర్తింపు పొందారు.ప్రత్యేక విభాగాల్లో నేరశోధకునిగా పోలీసుశాఖలో గుర్తింపు పొబదారు,ఈ ఇద్దరు విశ్రాంత అధికారులను డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీజీపీ ఈ పోలీసు అధికారుల సేవలను కొనియాడారు.పోలీసు ఉద్యోగికి రిటైర్మెంట్ ఉండకూదన్నారు.పదవి విరమణ సాంకేతిక పదం మాత్రమేనని సామాజిక బాధ్యతను వారు మరువకూడదన్నారు.



## జగ్గయ్యపేటలో టిడిపి శ్రేణుల ఆనందోత్సాహాలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** ప్రపంచంలోని 80 దేశాల్లో తెలుగు ప్రజలంతా చంద్రబాబును స్వాగతిస్తున్నారని, అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, బనాయించిన అన్ని కేసుల నుండి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో మంగళవారం చంద్రబాబును కోర్టు బెయిల్‌పై విడుదలచేయటంపట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే కొత్త జిఎంల నియామకం

### - కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ ఆమోదం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 31 ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, భారతీయ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసుకు చెందిన పది మంది ఉన్నత శ్రేణి అధికారులకు వివిధ రైల్వే జోన్లకు కొత్త జనరల్ మేనేజర్‌లుగా నియమిస్తూ కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ (ఎసిసి) ఆమోదముద్ర వేసింది. వీరిలో ఇద్దరు మహిళలు ఉండటం విశేషం. బరోడాలోని నేషనల్ అకాడమి ఆల్ ఇండియన్ రైల్వేస్ డైరెక్టర్ జనరల్‌గా మనోజ్ క్రిష్ణ అఖౌరీ, హాజీపూర్‌లోని తూర్పు మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అనిల్‌కుమార్ ఖండేల్వాల్, జైపూర్‌లోని వాయువ్య రైల్వే జీఎంగా అమితాబ్‌ను, కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ జీఎంగా ఎస్.శ్రీనివాస్‌ను, యలహంకలోని రైల్ వీల్ ఫ్యాక్టరీ జీఎంగా ఆర్.రాజగోపాల్‌ను, చిత్తరంజన్‌లోని చిత్తరంజన్ లోకో మోటివ్ వర్క్స్ జీఎంగా హితేంద్ర మల్హోత్రను, జాబల్ పూర్‌లోని పశ్చిమ మధ్యరైల్వే జీఎంగా శోభన బందోపాధ్యాయను, ముంబైలోని సెంట్రల్ రైల్వేజీఎంగా రామ్‌కరన్ యాదవ్‌ను, గౌహతిలోని ఈశాన్య సరిహద్దు రైల్వే నిర్మాణాల విభాగం జీఎంగా పనిచేస్తున్న ఎస్.కె.ఝాను, పూణెలోని భారతీయ రైల్వే ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ డైరెక్టర్ జనరల్‌గా నియమించి ఆయన స్థానంలో ఎస్‌కె పాండేను జీఎంగా నియమించారు. గోరఖ్‌పూర్‌లోని ఈశాన్య రైల్వే జీఎంగా పని చేస్తున్న సివి.రామన్‌ను తాత్కాలికంగా రైల్వే బోర్డు స్టోర్స్ విభాగం ఓఎస్‌డిగా నియమించి ఆయన స్థానంలో సౌమ్య మాథూర్‌లను జనరల్ మేనేజర్‌లుగా నియమిస్తూకేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ ఆమోదించింది.

